జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | సోమవారం 13 జూలై 2026 | సంపుటి : 16 | సంచిక : 284 | పేజీలు : 8 వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED


గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

## ఇంజినీరింగ్ సీటు పేరుతో
# మోసాలు

### దబ్బులు చెల్లిస్తున్న తల్లిదండ్రులు
### కోటా పేరుతో మాయగాళ్ల టోకరా
### మాటలను నమ్మవద్దంటున్న పోలీసులు



నగరానికి చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కుమారుడికి ఎంసెట్‌లో సరైన ర్యాంకు రాకపోవడంతో నగర శివారు ప్రాంతంలోని ఇంజినీరింగ్ కళాశాలలో సీటు కోసం ఆరా తీశారు. మిత్రుడి సూచనతో దళారీని సంప్రదించగా రూ.10లక్షలకు కోరిన బ్రాంచిలో సీటు గ్యారెంటీ అంటూ అడ్వాన్స్‌గా రూ.లక్ష తీసుకున్నారు. నెలరోజులు దాటినా అతడు స్పందించకపోవడంతో మోసపోయినట్లు గ్రహించాడు. మరో ప్రభుత్వాధికారి తన కుమార్తెకు ఇంజినీరింగ్ సీఎస్ఈలో సీటు కోసం ప్రయత్నించారు. అయితే తాము అనుకున్న చోట సీటు దొరుకుతుందనే ఆశతో రూ.లక్షలు చెల్లించారు. కానీ తీరా ఆ బ్రాంచ్‌లో, అదే కళాశాలలో సీటు విషయంలో ఆ దళారీ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయలేక, దళారీ దగ్గర డబ్బుల కోసం స్థానిక రాజకీయ నేతను సంప్రదించినట్లు తెలిసింది. నగరంలో ఇంజినీరింగ్ అడ్మిషన్ల సమయంలో ప్రతీ సంవత్సరం ఇలాంటి ఫిర్యాదులు వస్తూనే ఉంటాయని ఒక సీనియర్ పోలీసు అధికారి చెప్పారు. తల్లిదండ్రులు ముందస్తుగా తమ పిల్లలకు ర్యాంకులు రాకముందు నుంచే దళారీలను ఆశ్రయించడం ద్వారా ఈ సమస్య తలెత్తుతున్నదని, ఆ తర్వాత వారు చెల్లించిన దానిలో సగమైనా వెనక్కు తీసుకోలేకపోతున్నారని, కేసులు పెట్టడానికి వీరు ముందుకు రారని ఆయన తెలిపారు. మరోవైపు నీట్ ఫలితాలకు ముందుగానే ఎంబీబీఎస్‌లో సీట్ల కోసం కొందరు దళారులు తల్లిదండ్రులతో సీట్లు ఇప్పిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులతో మంతనాలు చేస్తున్నారు. కొంత నగదు చెల్లిస్తే సీటు రిజర్వ్ చేస్తామంటూ వసూళ్లకు పాల్పడుతున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు వస్తున్నాయి. ఈనేపథ్యంలో దళారులను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. మేనేజ్‌మెంట్ కోటా కింద ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంబీబీఎస్ సీట్లు ఇప్పిస్తామనే ఏజెంట్లతో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

**డిమాండ్ కారణంగా మోసాలు**

ఇంజినీరింగ్‌లో కొన్ని కోర్సులకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. ఎప్‌సెట్‌లో పిల్లలు సరైన ర్యాంకు సాధించకపోవడంతో తల్లిదండ్రులు ఆయా కోర్సుల్లో సీట్ల కోసం దళారులను ఆశ్రయిస్తున్నారు. ప్రముఖ విద్యాసంస్థల్లో కోరిన సీటు వస్తుందనగానే లక్షల రూపాయలు ముందే చెల్లిస్తున్నారని పోలీసు అధికారులు చెబుతున్నారు. తమ పిల్లల చదువుల కోసం ఎంతైనా ఖర్చు చేస్తామంటూ చెప్పడమే దళారులకు అనుకూలంగా మారుతోంది. డబ్బులు చెల్లించిన తర్వాత మోసం జరుగుతున్నదని తెలిసి బయటకు చెబితే పరువు పోతుందనే ఉద్దేశ్యంతో బయటకు చెప్పుకోవడానికి ఫీలవుతున్నారని పోలీసులు చెప్పారు.
కొందరేమో ఫిర్యాదులు చేసినప్పటికీ కేసులు కాకుండా తమకున్న పరపతి, పోలీసులు, రాజకీయ నాయకులతో చెప్పించి దళారుల నుంచి తాము చెల్లించినదానిలోఎంతోకొంత రాబట్టుకునే ప్రయత్నం చేస్తున్నట్లు పోలీసులే చెప్పారు. ఇదిలా ఉంటే దేశ, విదేశాల్లోని ఏ విశ్వవిద్యాలయంలో అయినా సీట్లు , స్కాలర్‌షిప్‌లు ఇప్పిస్తామంటూ మోసం చేసేవారు కూడా ఇటీవల ఎక్కువయ్యారని వారు పేర్కొన్నారు

# పేదోడి కళ్ళల్లో ఆనందమే లక్ష్యం

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

తాటి గడ్డ తాండలో సర్పంచ్ గబ్రు చౌహాన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

పాల్గొన్న మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్



# ఎక్కడ ఖాళీ భూములు ఉంటే అక్కడ డేగలా వాలిపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం



ప్రజాపాలన పేరుతో పేదల భూములను గుంజుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ఈ ప్రభుత్వం ఇవ్వకపోతే మరో రెండేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం వచ్చి పట్టాలు ఇస్తది

పేదోడికి ఎక్కడ అన్యాయం జరిగినా బీఆర్ఎస్ పార్టీ పేదల పక్షాన..

కేసీఆర్ సైనికులు మీ వెంటే ఉంటారు

కేసీఆర్ ప్రభుత్వం వస్తే 60 గజాలు కాదు... 120 గజాలు పెంచి ఇచ్చే బాధ్యత నాది

హిమాయత్‌నగర్ 151 సర్వే నంబర్ బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన బీఆర్ఎస్ నాయకులు

# అర్హత కలిగిన ప్రతి ఓటరును జాబితాలో ఉండేలా నాయకులు కృషి చేయాలి.



అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కృషి చేయాలని ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు.ఎస్ఐఆర్ (సర్) ప్రక్రియలో భాగంగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తమ నివాసంలో నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,ఇతర ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

# అర్హత కలిగిన ప్రతి ఓటరును జాబితాలో ఉండేలా నాయకులు కృషి చేయాలి.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దిశా నిర్దేశం.



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 12(ప్రజాజ్యోతి)** అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కృషి చేయాలని ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు.ఎస్ఐఆర్ (సర్) ప్రక్రియలో భాగంగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తమ నివాసంలో నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,ఇతర ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియపై తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామారావు (కేటీఆర్) ముందుగానే మన నియోజకవర్గ పరిధిలోనే మన భారస పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించడం జరిగింది అని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించడం జరిగింది అని, దానిలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నాయకులకు సూచించారు. ఓటరు జాబితాలో పేరు నమోదు,మార్పులు, చేర్పులు,సవరణల కోసం అవసరమైన పత్రాలను సకాలంలో సమర్పించాలని,ఏవైనా సమస్యలు ఎదురైతే సంబంధిత ఎన్నికల అధికారులను వెంటనే సంప్రదించాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన హక్కు అని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సురభి కాలనీలో బిఆర్ఎస్ పార్టి కార్యాలయాన్ని ప్రారంభించిన

### బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్



**శేరిలింగంపల్లి,జూలై 12 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం శేరిలింగంపల్లి డివిజన్ సురభి కాలనీలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మరబోయిన రవి యాదవ్. శేరిలింగంపల్లి డివిజన్ ప్రాంతాల ప్రజలకు పార్టీ కార్యాలయం ద్వారా అందుబాటులో ఉండి,వారి సమస్యలను నేరుగా తెలుసుకుని సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ పరిష్కారానికి కృషి చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ఈ కార్యాలయం ప్రధాన ఉద్దేశమని మరబోయిన రవి యాదవ్ తెలిపారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా వేదికగా ఈ కార్యాలయం పనిచేస్తుందని, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,మహిళా నాయకురాళ్లు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యాలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# మూసాపేట్ జనతా నగర్‌లో సర్ ప్రక్రియ పరిశీలన.. ప్రతి అర్హ ఓటరు పేరు నమోదు చేసుకోవాలి

## మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

**కూకట్ పల్లి, జూలై 12 (ప్రజా జ్యోతి)** :కూకట్ పల్లి నియోజకవర్గం, మూసా పేట సర్కిల్ మూసాపేట్ డివిజన్ పరిధిలోని జనతా నగర్‌లో గల శ్రీ రామ యూత్ అసోసియేషన్ వీధిలో కొనసాగుతున్న సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను బీఆర్ఎస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు తో కలిసి మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు ప్రక్రియ తీరును క్షుణ్ణంగా పరిశీలించిన తూము శ్రావణ్ కుమార్, స్థానిక ప్రజలతో మాట్లాడి సర్ కార్యక్రమం ఉద్దేశ్యాన్ని వివరించారు. ఎన్నికల సంఘం చేపడుతున్న ఈ ప్రత్యేక ప్రక్రియలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని, ఇప్పటికే నమోదైన వారు తమ వివరాలు సరిగా ఉన్నాయో లేదో ఒకసారి పరిశీలించుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్న ఆయన, ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన పత్రాలతో సంబంధిత అధికారులను సంప్రదించి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్నా బిఎల్వోల సహకారంతో వాటిని నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గోపాల్, తుకారాం, జైరాజ్, రాజు, అరుణ్, అర్జున్, కృష్ణ, రమేష్, గోవింద్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సర్ ప్రక్రియను పరిశీలిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానికులు



కూడా ఆసక్తిగా పాల్గొని తమ ఓటరు నమోదుకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.

# గ్రామ కమిటీల అధ్యక్షులకు ఎమ్మెల్యే నియామక పత్రాలు

### గ్రామాల్లో కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీల ఎన్నిక
### మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీశైలం ఆధ్వర్యంలో ఎన్నిక
### సంక్షేమ పథకాలతో అర్హులంతా లబ్ధి పొందాలి
### అహరహం పార్టీ మరింత అభివృద్ధికి కృషి చేయాలి
### అర్హులందరికీ రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి
### ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి



**యాచారం, జూలై 11 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లో అత్యంత ఆదరణ పొందుతున్నాయని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోటె శ్రీశైల ఆధ్వర్యంలో మల్కీజుగూడ, అయ్యవారిగూడెం, తాడిపర్తి గ్రామాల కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. మల్కీజుగూడ అధ్యక్షుడిగా వరికుప్పల యాదయ్య, కార్యనిర్వాహణ అధ్యక్షుడిగా వరికుప్పల అజయ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా చీర శ్రీశైలం, అయ్యవారిగూడ అధ్యక్షుడిగా నక్క లక్ష్మయ్య, తాడిపర్తి అధ్యక్షుడిగా నీలం రాము ఎన్నికయ్యారు. వీరందరికీ ఎమ్మెల్యే నియామక పత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండల, గ్రామ కాంగ్రెస్ శ్రేణుల సమన్వయంతో ఎన్నికైన వారంతా పార్టీ మరింత అభివృద్ధి చెందేలా అహరహం కృషి చేయాలన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట మరింత పెంచాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన ఆవశ్యకత ఉందని అర్హులంతా సంక్షేమ పథకాల లబ్ధి పొందేలా చూడాలని పిలుపునిచ్చారు. అర్హులైన వారందరికీ రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి త్వరలోనే చేకూరుతుందని చెప్పారు. ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, డిసిసి ఉపాధ్యక్షులు ముత్యాల వెంకటరెడ్డి, బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇన్‌కమ్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్. రాకేష్ జన్మదిన వేడుకలు

## శాలువాతో సన్మానం.. కేక్ కట్.. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

**కూకట్ పల్లి, జూలై 12 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇన్‌కమ్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్. రాకేష్ జన్మదిన వేడుకలు ఆత్మీయ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు రాకేష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ, తమ ఆత్మీయ మిత్రుడు వెంకట రాజు కుమారుడు, ఇన్‌కమ్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్. రాకేష్ ఉన్నత పదవిలో ఉండి సమాజానికి ఆదర్శంగా నిలుస్తుండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాకేష్ తన జీవితంలో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.
అలాగే వెంకట రాజు కి, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, ఇలాంటి శుభసందర్భాలు వారి కుటుంబంలో మరెన్నో జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ



వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జి. ప్రసాద్, సూర్యనారాయణ, నర్సింగ్ రావు, శ్రీధర్, రవి తదితరులు పాల్గొని రాకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఆత్మీయత, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిసింది.

# సొంత ఇంటి కల ఎంతో అద్భుతం..!

### ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**నందిగామ, జూలై 12(ప్రజాజ్యోతి):** ప్రతి మనిషి జీవితంలో సొంత ఇంటి కల ఎంతో అద్భుతం అని రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలుస్తుందని, ఇందిరమ్మ ఇంటిని నిర్మించి ఆసరా కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దే అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండల పరిధిలోని సిడి తండాలో ఆదివారం నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేపల్లె కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జటావత్ జాకీ అనే మహిళకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లును ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, జంగ నరసింహ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ, గబ్రు చౌహాన్, మాంకల శ్రీశైలం, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సాగు భూములకు మెరుగైన పరిహారం చెల్లించాలి

## 1వ వార్డ్ మెంబర్ తాండ్ర విజయలక్ష్మి ప్రశాంత్
## కబ్జా భూములపై స్పష్టత లేని పరిహారం చెల్లింపు
## మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించాలి



**యాచారం, జూలై 11 (ప్రజాజ్యోతి):** రికార్డులో ఉన్న భూమితో పాటు కబ్జాలో ఉన్న భూమికి కూడా ఒకేసారి చెక్కులు పంపిణి చేయాలని మొండిగౌరెల్లి ఒకటవ వార్డ్ మెంబర్ తాండ్ర విజయలక్ష్మి ప్రశాంత్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం వార్డ్ మెంబర్ మాట్లాడారు. గ్రామంలో పారిశ్రామిక పార్క్ కోసం ప్రభుత్వం గత ఏడాది ప్రభుత్వ భూములను సర్వే నెంబర్లు 19,68,127, లలో మొత్తం విస్తీర్ణం 677-29 ఎకరాలు అభివృద్ధి కోసం తీసుకుంటున్నట్లు నోటిఫికేషన్ జారీ చేసిందని చెప్పారు. ఇందుకోసం సర్వే పూర్తి అయిందని నెలరోజులవుతున్న ఇప్పటికి ఎలాంటి స్పందన లేదన్నారు. సాగుకు అనుకూలంగా ఉన్న భూమికి మెరుగైన నష్టపరిహారం చెల్లించి అలాగే రికార్డులో ఉన్న భూమితో పాటు కబ్జాలో ఉన్న భూమికి కూడా ఒకేసారి చెక్కులను పంపిణి చేయాలనీ కోరారు. సర్వే వివరాలు గ్రామపంచాయతీ ఆవరణలో ఉంచాలన్నారు. అధికారుల అండదండలతో కొందరు భూకబ్జాదారులు భూమి లేకపోయినా ఫోటోలు దిగారని వదంతులు వెల్లువెత్తుతున్నాయి. రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిజమైన రైతులకు న్యాయం చేయాలన్నారు. మరోవైపు అధికారులు 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయలేదన్నారు. నూతన మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతులతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.

# ప్రతి పౌరుని ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది

### బిఎల్వోలతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, జూలై 12 (ప్రజా జ్యోతి)** :కూకట్ పల్లి నియోజకవర్గంలోని ప్రతి పౌరుని ఒక హక్కును కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ఆల్విన్ కాలనీ, మియాపూర్, హాఫీజ్ పేట డివిజన్లకు సంబంధించి సర్ ఓటర్ నమోదు ప్రక్రియపై బిఎల్ ఓ లతో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటు హక్కు పై ఏమైనా సందేహాలు ఉన్న ఎడల వారికి అందుబాటులో ఉండి నివృత్తి చేయాల్సిన బాధ్యత తీసుకోవాలని. ఎవరైనా ఓటు నమోదు కోసం ఆఫీసర్లు వారి ఇంటికి వెళ్ళినప్పుడు వారు అందుబాటులో లేని ఎడల తిరిగి మళ్లీ వారికి సంప్రదించి వారి ఓటు హక్కును కూడా కాపాడాల్సిన బాధ్యత చూసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఏమైనా ఇబ్బంది ఉన్న ఎడల తన ను నేరుగా సంప్రదించవచ్చని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎప్పుడూ అందుబాటులోనే ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం నాయకులు, బి ఎల్ వో లుపాల్గొన్నారు.

# పేదోడి కళ్ళల్లో ఆనందమే లక్ష్యం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**


**తాటి గడ్డ తాండలో సర్పంచ్ గ|బు చౌహాన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం**

**పాల్గొన్న మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్**



**కొత్తూర్ జులై 12 (ప్రజా జ్యోతి)** ప్రతి పేదవాడికి సొంతింటి కల నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలంలోని సిడి తాండ గ్రామపంచాయతీ పరిధిలోని తాటి గడ్డ తండాలో సర్పంచ్ గ|బు చౌహాన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము కృష్ణ,ఉప సర్పంచ్ రవీందర్ నాయక్, నందిగామ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్,వార్డు సభ్యులు,తండా పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా ఫ్రీ క్యాన్సర్ స్కానింగ్ క్యాంపు వైద్య శిబిరమును ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి, జూలై 12 (ప్రజాజ్యోతి):** మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి ఎనక్లేవ్ కాలనీలో సీనియర్ నాయకులు డిఎస్ఆర్ కె. ప్రసాద్ ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ కాన్సర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా ఫ్రీ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ వైద్య శిబిరంను సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ,తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రసాద్ ఫౌండేషన్ వారి సేవలు అమోఘం అని,క్యాన్సర్ పై అవగాహన కల్పించడం గొప్ప విషయం అని, క్యాన్సర్ ను ముందే పసిగడితే సగం విజయం సాధించినట్టే, అన్ని రకాల పరీక్షలకు చేసుకోవడానికి అవకాశం కల్పించడం జరిగినది.ఇక్కడి పరిసర ప్రాంత పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు అంటే ఎటువంటి లక్షణాలు లేని ఆరోగ్యవంతమైన వ్యక్తులలో కూడా క్యాన్సర్ కణాలు లేదా ముందస్తు కణాలను ముందుగానే గుర్తించే పరీక్షలు. దీన్ని ప్రారంభ దశలోనే గుర్తిస్తే క్యాన్సర్‌ను సులభంగా నయం చేయవచ్చుఅని ,క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం వల్ల చికిత్స విజయవంతమయ్యే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.రోజువారి జీవనశైలిలో ప్రజలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని,దీనిని నివారించేందుకు వైద్య శిబిరం ఎంతగానో తోడ్పడుతుంది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఇందులో భాగంగా.స్పెషలిస్ట్ మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగినది అని,పిఎసి చైర్మన్ తెలియజేసారు.ఈ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించిన నిర్వాహకులను,డాక్టర్లను ప్రత్యేకంగా అభినదించడం జరిగినది.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వసంతనగర్ డివిజన్ డ్రీమ్ వ్యూ కాలనీలో బండి రమేష్ గారి పాదయాత్ర

**సమస్యల పరిష్కారానికి త్వరితగతిన పూర్తి చేస్తానని హామీ ఇచ్చిన బండి రమేష్**



**కూకట్ పల్లి, జూలై 12 (ప్రజా జ్యోతి)** :?కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ వసంతనగర్ డివిజన్ పరిధిలోని డ్రీమ్ వ్యూ కాలనీలో ఆదివారం ప్రత్యేక పాదయాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మాకినేని వినోద్ (యాకనారాయణ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బండి రమేష్ స్థానిక ప్రజలను కలిసి, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ ప్రెసిడెంట్ రవి విచ్చేసిన అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించి, గౌరవపూర్వకంగా స్వాగతం పలికారు.

?కాలనీవాసుల సమస్యలు -- నాయకుల స్పందన

పాదయాత్రలో భాగంగా కాలనీవాసులు తమ పరిధిలోని పలు సమస్యలను బండి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రధాన డ్రైనేజ్ వ్యవస్థ సరిగ్గా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. అనేక ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్లు లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో ప్రయాణించడానికి మహిళలు, వృద్ధులు అసౌకర్యానికి గురవుతున్నారని వివరించారు. అంతర్గత రహదారులు పూర్తిగా దెబ్బతిని, ప్రయాణానికి వీలు లేకుండా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ?కాలనీవాసుల సమస్యలను ఎంతో ఓర్పుగా విన్న బండి రమేష్ సానుకూలంగా స్పందిస్తూ... ప్రధాన డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు సంబంధిత అధికారులతో తక్షణమే సమన్వయం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, అవసరమైన చోట్ల వీధి దీపాలను ఏర్పాటు చేయించి, దెబ్బతిన్న అంతర్గత రోడ్ల నిర్మాణ పనులను కూడా త్వరితగతిన ప్రారంభించేలా ప్రత్యేక కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా మాకినేని వినోద్ (యాకనారాయణ) మాట్లాడుతూ డ్రీమ్ వ్యూ కాలనీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని మేము తప్పకుండా నెరవేరుస్తాం. ఈ సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు కాలనీవాసులకు తోడుగా ఉంటాం. అవసరమైతే మళ్లీ పాదయాత్ర నిర్వహించి, ఇక్కడి పనుల పురోగతిని స్వయంగా పరిశీలిస్తామని అన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా మమ్మల్ని నేరుగా సంప్రదించవచ్చని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తాం," అని వినమ్రంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డ్రీమ్ వ్యూ కాలనీలో ఎంతో ఉత్సాహంగా సాగిన ఈ పాదయాత్రలో నాయకులు తూము వేణు, శ్రీనివాస్ బాబు, గాలి బాలాజీ, దినేష్ కుమార్, రంగమోహన్, గోపాల్ చౌదరి, చావా శ్రీనివాస్, శివ చౌదరి, సంధ్య, రజిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, మహిళలు, యువకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మన సంస్కృతీ సంప్రదాయాలు ఎంతో గొప్పవి

ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి

రంగాపూర్ లో మహాకాళి,బీరప్ప,కామరాతి, ధ్వజస్తంభ నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి నవీన్ కుమార్ రెడ్డి



**కొత్తూర్ జులై 12 (ప్రజా జ్యోతి)** మన సంస్కృతీ సంప్రదాయాలు ఎంతో గొప్పవని ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం నందిగామ మండలంలోని రంగాపూర్ లో గొల్ల,కురుమల కుల దైవం బీరప్ప స్వామి,మహాకాళి,కామరాతి, ధజస్తంభ నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మన సంస్కృతీసంప్రదాయాలు ఎంతో గొప్పవన్నారు.మహంకాళి, బీరప్ప,కామరాతి కల్యాణోత్సవాలను గ్రామాల్లో ఘనంగా నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆచారమన్నారు.మహంకాళి, బీరప్ప, కామరాతి దేవతల ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు,అవినాష్,అశోక్ లింగం,రమేష్,శ్రీను,బిక్షపతి,వనపల్లి ధనుష్,తోట అరుణ్, కల్వకోల్ అజయ్,సదువుల సాయి తేజ,పట్లోళ్ల కౌశిక్ రెడ్డి, జెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయ కళలను చేరవేయడమే లక్ష్యం

రస కూటమి ఫౌండేషన్ కో-ఫౌండర్ సునీల్ సత్యవోలు



**హైదరాబాద్, జూలై 12 (ప్రజా జ్యోతి)** : సంప్రదాయ కళలను ఆధునిక తరానికి చేరవేయడమే లక్ష్యంగా రస కూటమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలో 'సంప్రదాయం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఫౌండేషన్ సహ వ్యవస్థాపకుడు సునీల్ సత్యవోలు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా పద్మశ్రీ డా.దీపికా రెడ్డి, డా.దీప్తి దేవరకొండ పాల్గొన్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కనకయ్య బృందం(చెక్క బొమ్మలత), మీనయ్య బృందం(యక్షగానం), డా.ఉదయ రేణుగుంట నేతృత్వంలోని సప్తమాత్రే(ముద్గర్ వారియర్స్), శివాంశ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్(భరతనాట్యం), డా.భోగిరి శివ నేతృత్వంలోని ఎన్.సి.కలరి(కలరిపయట్టు), దీపేష్, లక్ష్మణ్, అనన్య, ఉజ్వల్‌ల లైవ్ ఫ్యూజన్ ప్రదర్శనలు ఆకట్టుకున్నట్లు చెప్పారు. తెలంగాణ పర్యాటక శాఖ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రేడియంట్ అవెన్యూస్, ది గోల్డెన్ హంప్, సింగిడి కలెక్టివ్ మద్దతు అందించాయని పేర్కొన్నారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 12(ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి(ఐఏఎస్) రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి(ఐఏఎస్) ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో తో కలసి ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని బి.ఎన్.రెడ్డి నగర్ లోని శ్రీ సాయిరాం కాలనీలో కొనసాగుతున్న ఎస్ఐఆర్-2026 కార్యక్రమాలను దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు గణన ఫారాల పంపిణీ, దరఖాస్తుల స్వీకరణ, ఆన్లైన్ డిజిటలైజేషన్ ప్రక్రియను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం బిఎల్వో సూపర్వైజర్లు, బిఎల్ఓ లతో సమావేశమై పనుల పురోగతిపై ఆరా తీశారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, ఫారాల పంపిణీ, వివరాల సేకరణ, ఆన్లైన్ నమోదు ప్రక్రియలో ఇలాంటి జాప్యం లేకుండా సమర్థవంతంగా పనిచేయాలని బిఎల్ఓ లకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించారు. ఈ పరిశీలనలో సంబంధిత ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్ఓ) అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి(ఏఈఆర్వో) తోపాటు ఎన్నికల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారి కృషి ఫలితం

## రామంతాపూర్ పెద్దచెరువు పునరుద్ధరణకు మహర్దశ



**ఉప్పల్,జూలై 12,(ప్రజాజ్యోతి)** హబ్సిగూడ , రామంతాపూర్ డివిజన్ ప్రజలకు ఎంతో కీలకమైన రామంతాపూర్ పెద్దచెరువు పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టిన సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. సుమారు రూ.19 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ ప్రతిష్ఠాత్మక అభివృద్ధి కార్యక్రమం ద్వారా రామంతాపూర్ పెద్దచెరువుకు సరికొత్త రూపు రానుండటంతో పాటు, పరిసర ప్రాంతాల పర్యావరణ పరిరక్షణకు, భూగర్భ జలాల పెరుగుదలకు, ప్రజలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించేందుకు ఎంతో దోహదపడనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా చెరువుల పరిరక్షణకు తాను ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ రామంతాపూర్ పెద్దచెరువు పునరుద్ధరణ పూర్తయితే వర్షపు నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు భూగర్భ జలమట్టాలు మెరుగుపడి, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. చెరువు చుట్టూ అందమైన అభివృద్ధి పనులు, పచ్చదనం ప్రజలు సేదతీరేందుకు అనువైన సౌకర్యాలు ఏర్పాటు చేయడం ద్వారా ఇది నగర ప్రజలకు ఒక ఆహ్లాదకరమైన విహార కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు.
గతంలో నిర్లక్ష్యానికి గురైన చెరువులను సంరక్షించి భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గం లో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్య, వైద్యం వంటి అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. రూ.19 కోట్ల వ్యయం తో చేపట్టిన ఈ ప్రతిష్ఠాత్మక పునరుద్ధరణ పనులు పూర్తయిన అనంతరం రామంతాపూర్ పెద్దచెరువు నగరంలోనే ఆదర్శవంతమైన చెరువుగా రూపుదిద్దుకుని, పర్యాటకులను ఆకర్షించే ప్రదేశంగా నిలవడంతో పాటు స్థానిక ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించనుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన వారందరూ తప్పనిసరిగా తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలి

## రాష్ట్ర నాయకులు బన్నాల

**ఉప్పల్,జూలై12,(ప్రజాజ్యోతి)** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ూ×=) కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలి : బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ బీరప్ప గడ్డ డివిజన్ లో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ (సర్ ) బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి అర్హులైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం, అనర్హుల పేర్లు తొలగించడం,మార్పులు--చేర్పులు పారదర్శకంగా నిర్వహించడం ఎన్నికల సంఘం బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులుగా సర్ పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం, ప్రతి అర్హుడైన ఓటరు నమోదు అయ్యేలా చూడడం మనందరి బాధ్యత అని అన్నారు. బూత్ స్థాయి అధికారులు ( బి ఎల్ ఓ ) లు ఎన్నికల సిబ్బంది, బిఎల్ఏ ( బి ఎల్ ఏ లు) క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి, ఎటువంటి ఇబ్బందులు లేకుండా దరఖాస్తులను స్వీకరించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.బి ఎల్ ఎ , బి ఎల్ ఓ లు పరస్పర సమన్వయంతో పనిచేసి సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా రాఘవేంద్ర నగర్ కాలనీ అన్నపూర్ణ కాలనీ బాలాజీ ఎన్క్లేవ్ తదితర ప్రాంతాల్లో ఎన్యుమరేషన్ ఫార్మ్స్ పంపిణీ చేశారు. ముఖ్యంగా యువ ఓటర్లు, మహిళలు, అదేవిధంగా కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అర్హులైన వారందరూ తప్పనిసరిగా తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, ఇప్పటికే నమోదైన వారు తమ వివరాలను ఒకసారి పరిశీలించి అవసరమైతే సవరణలు చేయించు కోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని రాజకీయాలకు అతీతంగా, పూర్తిగా ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించే



విధంగా నిర్వహించి ప్రతి అర్హుడికి ఓటు హక్కు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఎ, బిఎల్ఓ, సంక్షేమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనా చోరీ ముఠా అరెస్ట్.. రూ.4 లక్షల విలువైన 6 బైకులు స్వాధీనం

**ఉప్పల్,జూలై 12(ప్రజా జ్యోతి):** మల్కాజ్ గిరి కమిషనరేట్ ఉప్పల్ పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.4 లక్షల విలువైన 6 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గాంధీ విగ్రహం సమీపంలోఈ నెల 11న వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదం గా తిరుగుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా తమకు వ్యక్తిగత ఖర్చులకు సరిపోయే సంపాదన లేకపోవడంతో సులభంగా డబ్బులు సంపాదించేందుకు పలు ద్విచక్ర వాహనాలు చోరీ చేసినట్లు అంగీకరించారు. పార్క్ చేసిన బైకులను డూప్లికేట్ తాళాలతో చోరీ చేసి, రంగులు మార్చి నకిలీ నంబర్ ప్లేట్లు అమర్చి విక్రయిస్తున్నట్లు అంగీకరించారు. ఈ కేసును మల్కాజిరి కమిషనరేట్ పోలీస్ కమిషనర్ బి సుమతి నాయకత్వంలో డి సి పి సురేష్ కుమార్,ఉప్పల్ జోన్ అదనపు డిసిపి వెంకట్ రమణ పర్యవేక్షణలో, ఏసీపి వెంకటరెడ్డి మార్గదర్శకత్వంలో ఛేదించారు. ఈ కేసు చేదనలో ఉప్పల్ ఇన్స్పెక్టర్ వై రామలింగారెడ్డి, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ డి రవికుమార్, డిటెక్టివ్ సబ్ ఇన్స్పెక్టర్ రజనీకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# మోడల్ గ్రేవ్ యార్డ్ గా బీరప్పగడ్డ గౌడ శ్మశాన వాటిక

**ఉప్పల్,జులై 12( ప్రజా జ్యోతి ):** ఉప్పల్ బీరప్పగడ్డ లోని గౌడ శ్మశాన వాటిక అభివృద్ధికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి రూ.45 లక్షల నిధులను మంజూరు చేయించారు. ఆదివారం గౌడ శ్మశాన వాటిక, గౌడ సంఘం ప్రతినిధులకు అభివృద్ధి పనులకు నిధుల మంజూరు పత్రాలను పరమేశ్వర్ రెడ్డి అంద చేశారు. గౌడ శ్మశాన వాటిక ఏర్పాటు చేసినప్పటి నుంచి ఏనాడు కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధికి నోచుకోలేదని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అన్నారు. మొదటి విడతగా రూ.45 లక్షల నిధులను మంజూరు చేయించినట్లుగా చెప్పారు. శ్మశాన వాటికను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ఎన్ని నిధులైనా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. మోడల్ శ్మశాన వాటికగా తీర్చిదిద్దేందుకు కృషి చేయానున్నట్లుగా చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఉప్పల్ నియోజకవర్గానికి నిధులను మంజూరు చేయిస్తూ అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగ చెప్పారు.
కార్యక్రమంలో కందికంటి అశోక్ గౌడ్ ,బజారు జగన్నాథ్ గౌడ్, బజారు రామరాజు గౌడ్,బజారు పద్మారావు గౌడ్,వర్కల మదన్ గౌడ్ ,బుర్ర ఈశ్వర్ గౌడ్ ,బజారు నవీన్ గౌడ్ ,పంజాల శ్రవణ్ గౌడ్,బుత్కూరి మదన్ గౌడ్ ,బింగి బుచ్చి గౌడ్. బింగి బాలయ్య గౌడ్ ,మందారం లక్ష్మణ్ గౌడ్,బింగి సంతోష్ గౌడ్. బింగి మహేష్ గౌడ్, మీనం పెల్లి రాము గౌడ్. మీనం పెల్లి సురేష్ గౌడ్ మీనం పెల్లి శ్రీశైలం గౌడ్. మీనం పెల్లి రామ్ చందర్ గౌడ్ భూత్కూరి సాయి గౌడ్,భూత్కూరి నందు గౌడ్. బూత్కూరి మదన్గౌడ్. భూత్కూరి సోనీ గౌడ్ ,శివగోని శ్రీనివాస్



గౌడ్.శివగాని రాములు గౌడ్. రావుల శ్రీనివాస్ గౌడ్. వర్కల శంకరయ్య గౌడ్. వాటర్ మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

# నికోలా టెస్లా జయంతి ఘనంగా నిర్వహించిన ఎలక్ట్రీషన్స్ జేఏసీ

### రాష్ట్ర వ్యాప్తంగా ఆర్?ఆర్?1, డబ్ల్యూఆర్? 2 విధానం అమలు చేయాలని డిమాండ్

### ఎలక్ట్రీషన్లు లైసెన్సులు, సూపర్వైజర్ పర్మిట్లు తప్పనిసరిగా పొందాలని పిలుపు

**ఉప్పల్?, జులై 12 ( ప్రజా జ్యోతి):** తెలంగాణ ఎలక్ట్రికల్ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం రామంతాపూర్లోని కమిటీ హాల్లో ప్రముఖ విద్యుత్ శాస్త్రవేత్త నికోలా టెస్లా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వివిధ ప్రైవేట్ ఎలక్ట్రీషన్ల సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నక్క యాదగిరి మాట్లాడుతూ, ప్రతి ఎలక్ట్రీషన్ ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు ద్వారా వైర్మన్ పర్మిట్తో పాటు సూపర్వైజర్ పర్మిట్ కూడా పొందాలని సూచించారు. ప్రస్తుతం కొన్ని జిల్లాలకే పరిమితమైన ఆర్?ఆర్?1, డబ్ల్యూఆర్?2 విధానాన్ని తెలంగాణ వ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విధానం అమలైతే విద్యుత్ ప్రమాదాలను గణనీయంగా నివారించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. జేఏసీ నిర్వాహకుడు కొండ బాల్రెడ్డి మాట్లాడుతూ, అన్ని ఎలక్ట్రీషన్ల సంఘాల సభ్యులు జేఏసీలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రేట్ల సమస్యలు, వృత్తిపరమైన ఇబ్బందులను జేఏసీ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా ఎలక్ట్రీషన్లను ఒకే వేదికపైకి తీసుకురావాలనే లక్ష్యంతో జేఏసీ పనిచేస్తోందని తెలిపారు. ఈ




కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు సభ్యుడు నేమాల బెనర్జీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై. వెంకటేశ్వర్లు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ శ్రావణ్ కుమార్, శేరిలింగంపల్లి అధ్యక్షుడు ఉదయ్ భాస్కర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామల శ్రీకాంత్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ప్రతినిధులు బడే యాదగిరి, వి. సత్యనారాయణ, కాశీ నాయుడు, మాకం శ్రీనివాస్, నాగేశ్వరరావు, గురుస్వామి, వెంకటేష్, సతీష్ రెడ్డితో పాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు ఎలక్ట్రీషన్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదవారి ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇల్లు

### గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా

### ఇంటి ఆడపడుచులకు సారె అందజేసిన సర్పంచ్ దయానంద్ గుప్తా



**కొత్తూర్ జులై 12 (ప్రజా జ్యోతి)** అర్హత కలిగిన ప్రతి పేదవాడికి సొంతింటి కల నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా అన్నారు.కొత్తూర్ మండలంలోని గూడూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్దు గౌడ్,వార్డు సభ్యులు గట్టు లక్ష్మి చంద్రయ్య,వడ్ల శివ చారి, అరవింద్ గౌడ్,శ్రీదేవి దయానంద్, జ్ఞానేశ్వర్,మోడీ వినోద దర్శన్, మైలారం దేవేందర్,మీసాల స్వప్న సదానందం,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాందాస్ నాయక్,కాసారం రాజు,మోడీ శేఖర్,కాసారం దయాకర్,గుండు అనంతయ్య,సంపత్ కుమార్, కావలి యాదయ్య,మధుసూదన్ రెడ్డి,మల్కాపురం మల్లేష్,వడ్డే హనుమంతు,సలీం,తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి నగర్ డివిజన్‌లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లి, జూలై 12 (ప్రజా జ్యోతి)** :కూకట్‌పల్లి నియోజకవర్గంలోని గాయత్రి నగర్ డివిజన్ పరిధిలో తులసి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు అంకిత్ సింగ్ ఠాకూర్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్స్ వైద్య బృందం సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు శిబిరాన్ని సందర్శించి వైద్యుల ద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రజల సంక్షేమం కోసం సేవాభావంతో ముందుకు వస్తున్న నిర్వాహకులను, వైద్య బృందాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ మాజీ అధ్యక్షులు విజయ్, డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, తులసి నగర్ సంక్షేమ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తమ్ముడి పుట్టినరోజు.. మల్లన్న గుడికి రూ.1.01 లక్షల విరాళం

### ఆలయ నిర్మాణానికి చేయూతనిచ్చిన కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్



**చేవెళ్ల జూలై 12(ప్రజా జ్యోతి):** మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దెల చింటూ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన అన్న, చేవెళ్ల మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ శ్రీ మల్లన్న దేవాలయ నిర్మాణానికి రూ.1,01,166 విరాళాన్ని అందజేశారు. ఆలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తై భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకోవాలనే సంకల్పంతో ఈ విరాళాన్ని సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మద్దెల శ్రీనివాస్ మాట్లాడుతూ...శ్రీ మల్లన్న స్వామి ఆశీస్సులతో ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తై భక్తులకు మరింత ఆధ్యాత్మిక సేవలు అందించాలని ఆకాంక్షించారు. సమాజ సేవతో పాటు దైవ సేవ కూడా ప్రతి ఒక్కరి బాధ్యతేనని పేర్కొన్నారు. విరాళాన్ని స్వీకరించిన ఆలయ కమిటీ సభ్యులు మద్దెల శ్రీనివాస్ సేవాభావాన్ని అభినందించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దెల చింటూకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

# ఎక్కడ ఖాళీ భూములు ఉంటే అక్కడ డేగలా వాలిపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రజాపాలన పేరుతో పేదల భూములను గుంజుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ఈ ప్రభుత్వం ఇవ్వకపోతే మరో రెండేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం వచ్చి పట్టాలు ఇస్తది

పేదోడికి ఎక్కడ అన్యాయం జరిగినా బీఆర్ఎస్ పార్టీ పేదల పక్షాన.. కేసీఆర్ సైనికులు మీ వెంటే ఉంటారు

కేసీఆర్ ప్రభుత్వం వస్తే 60 గజాలు కాదు... 120 గజాలు పెంచి ఇచ్చే బాధ్యత నాది

హిమాయత్‌నగర్ 151 సర్వే నంబర్ బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన బీఆర్ఎస్ నాయకులు





**మొయినాబాద్, జూలై 12 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్ 151 సర్వే నంబర్‌లో ఉన్న 4 ఎకరాల 2 గుంటల భూమికి సంబంధించిన 290 పేద కుటుంబాల సమస్యపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉద్యమానికి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ ఖాళీ భూములు కనిపించినా కాంగ్రెస్ ప్రభుత్వం డేగలా వాలిపోతోందని, ప్రజాపాలన పేరుతో పేదల భూములను గుంజుకునే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. 17 సంవత్సరాల క్రితం 290 కుటుంబాలకు 60 గజాల ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చారని గుర్తు చేసిన ఆమె, ఆ హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అసైన్డ్ భూముల సమస్యలను పరిష్కరించి అర్హులైన పేదలకు పట్టాలు అందిస్తామని చెప్పామని, అదే హామీని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇచ్చారని, ఇప్పుడు ఆ మాటను నిలబెట్టుకోవాలని కోరారు. 17 రోజులుగా బాధిత కుటుంబాలు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వో స్పందించకపోవడం బాధాకరమన్నారు. పైస్థాయిలో ఉన్న పాలన తీరు కిందస్థాయి అధికారుల పనితీరులోనూ కనిపిస్తోందని విమర్శించారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్‌తో పాటు మంత్రి శ్రీధర్‌బాబుతో మాట్లాడి త్వరితగతిన పరిష్కారం చూపేలా కృషి చేస్తానని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 60 గజాలే కాదు, అవసరమైతే 120 గజాల వరకు పెంచి పట్టాలు ఇప్పించే బాధ్యత తనదేనని సబితా ఇంద్రారెడ్డి హామీ ఇచ్చారు. పెద్దమంగళారం 280 ఎకరాలు, అజీజ్‌నగర్ 100 ఎకరాలు, యెన్కెపల్లి 99 ఎకరాల భూములపై కూడా ప్రభుత్వ దృష్టి ఉందని ఆరోపించారు. పేదల హక్కులను కాపాడేందుకు బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, పేదోడికి ఎక్కడ అన్యాయం జరిగినా బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ సైనికులు ప్రజల వెన్నంటి ఉంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న, హిమాయత్‌నగర్ మాజీ సర్పంచ్ ముదిగొండ రవి యాదవ్, మొయినాబాద్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీహరి యాదవ్, దేశముల ఆంజనేయులు, కొత్త నరసింహారెడ్డి, కొత్త మాణిక్‌రెడ్డి, నరోత్తం రెడ్డి, సురంగల్ 14వ వార్డు కౌన్సిలర్ కర్రోల శ్రీధర్, హిమాయత్‌నగర్ 3వ వార్డు కౌన్సిలర్ బిల్లపాటి ఎల్లేష్ కవిత, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ సిద్ధింతి నరసింహ గౌడ్, వివిధ సంఘాల నాయకులు కంజర్ల రాజు, మల్లేష్, మాల స్వామి, యెన్కెపల్లి కుమ్మరి రాము, దామోదర్ రెడ్డి, కుమ్మరి శ్రీనివాస్, ఈదులకంటి రవి, పూసల పరమేష్, పార్టీ నాయకులు, బాధిత కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వడ్డెర సంఘం బలోపేతానికి ఐక్యంగా పనిచేయాలి


గ్రామ స్థాయి నుంచి సంఘాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యం: జిల్లా అధ్యక్షుడు ముద్దంగుల ఆంజనేయులు

చేవెళ్ల మండల వడ్డెర సంఘం కమిటీ సమావేశంలో సభ్యత్వ నమోదు, కమిటీల ఏర్పాటుపై చర్చ




**మొయినాబాద్: జూలై 12 ( ప్రజా జ్యోతి)** చేవెళ్ల మండల వడ్డెర సంఘం కమిటీ సమావేశం జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ ఆదేశాల మేరకు, రాష్ట్ర అధ్యక్షుడు వల్లేపు శివకుమార్, రాష్ట్ర కార్యదర్శి దేరంగుల రామచంద్రయ్య సమన్వయంతో నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ముద్దంగుల ఆంజనేయులు మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి వడ్డెర సంఘాన్ని మరింత బలోపేతం చేసి సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టడంతో పాటు ప్రతి మండలంలో బలమైన కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. యువత సంఘ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి అందేలా కృషి చేయాలని కోరారు. సమాజ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా అందరూ సమిష్టిగా ముందుకు సాగాలని నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాతీయ నాయకుడు జరిపేటి రాజు, నియోజకవర్గ నాయకుడు దండుగుల శ్రీనివాస్, చేవెళ్ల మండల అధ్యక్షుడు వడ్డే లింగం, మండల ఉపాధ్యక్షుడు వడ్డే మల్లేష్, మండల సలహాదారుడు దండుగుల మల్లేష్, విడగొట్టి లక్ష్మణ్, వడ్డే సాయిరాం, దేరంగుల కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు. "జై వడ్డెర సమాజం ఐక్యతే మన బలం, అభివృద్ధియే మన లక్ష్యం అంటూ నాయకులు నినదించారు,

# కాలనీవాసులకు అందుబాటులో సేవలు.. ప్రారంభమైన కాలనీ కార్యాలయం



**అల్వాల్, జూలై 12 ప్రజా జ్యోతి** అల్వాల్ మాచాబొల్లారం పరిధిలోని శ్రీ సాయి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కాలనీ కార్యాలయాన్ని మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, స్థానిక నాయకుల సమక్షంలో ఆయన కార్యాలయాన్ని ప్రారంభించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కాలనీలో నెలకొన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని రాజ్ జితేందర్ నాథ్ హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కాలనీ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బొబ్బిలి సురేందర్ రెడ్డి, సంపత్ రాము, సర్వేష్ యాదవ్, మరియు ప్రధాన కార్యదర్శి కె. జైపాల్ రెడ్డి మరియు కె. నరేందర్ రెడ్డి, కె. మురుగన్, పి. వాసు, ఎస్. జ్ఞానేశ్వర్, కృష్ణ, బాలరాజు, సంజీవ్ రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, శ్రీనివాస్ చారి, రమేష్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్ ఇచ్చిన హామీలపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ, కాలనీ అభివృద్ధికి కార్యాలయం ఉపయోగపడుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు, స్థానిక ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి




**షాబాద్ జులై 12(ప్రజాజ్యోతి )**షాబాద్ లో రాజ్ కుమార్ హత్యాకాండ బాధితుల ఇంటి వద్ద మృతుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉన్మాది రాజ్ కుమార్ కిరాతక చర్య పై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తీవ్రంగా ఖండించారు. సైకో గా అభం శుభం తెలియని పిల్లలు, వృద్ధులను కిరాతకంగా హతమార్చడం దుర్మార్గమైన, హేయమైన చర్యగా మహేందర్ రెడ్డి అభివర్ణించారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ధైర్యం చెప్పారు.బాధిత కుటుంబంలోని మేఘనకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. రూ. 5 లక్షల పరిహారం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు అంశం కలెక్టర్ నారాయణ రెడ్డి ప్రకటించారు.బాధిత కుటుంబంలోని దివ్యాంగురాలు మేఘన చూసి చెలించి పోయారు. మేఘన కు వైద్యం, పునరావాసం కోసం కలెక్టర్ నారాయణ రెడ్డి ను ప్రభుత్వం ఆదేశించిందన్నారు . సీఐ , ఎస్ఐ లను సస్పెండ్ చేశారని వివరించారు. నిందితులపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి పామెన భీం భరత్, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్, నాయకులు జడల రాజేందర్ గౌడ్, తమ్మలి రవిందర్, రామస్వామి, మాణిక్ రెడ్డి, అస్మత్ పాషా, ఉప సర్పంచ్ దండు రాహుల్, ఆయనతో ఉన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఉద్యమాల ఫలితం అన్ని వర్గాలకు మేలు

గ్రామ నూతన ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా రాకేష్

నియామక పత్రం అందజేసిన విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య



**యాచారం, జులై 11 (ప్రజాజ్యోతి):** నందివనపర్తిలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సమావేశం ఎంఎస్ఎఫ్ గ్రామ శాఖ అధ్యక్షులు ముచ్చర్ల రాకేష్ అధ్యక్షతన నిర్వహించారు. వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య, ఎమ్మార్పీఎస్ యాచారం మండల అధ్యక్షులు మూలి మహేష్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితంగా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు, ఆరోగ్యశ్రీ పథకం, వికలాంగులు, వృద్ధులు, వితంతుల, పెన్షన్ పెంపు, రేషన్ బియ్యం కోటా పెంపు ఇతర ఫలితాలు లభించాయన్నారు. కులం పేరు చెప్పుకోవడానికి సిగ్గుపడ్డ మాదిగలు నేడు గర్వంగా నేను మాదిగ అనే చెప్పుకునే స్థాయికి మాదిగ సమాజానికి గుర్తింపు గౌరవం తీసుకొచ్చిన ఘనత పద్మశ్రీ మందకృష్ణ మాదిగది అని గుర్తు చేశారు. మాదిగలు విద్య రంగంలో ముందుండాలని ఇకనుంచి చదివే ప్రధానంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఎమ్మార్పీఎస్ రానున్న రోజుల్లో రాజకీయ శక్తిగా తయారు కావాలన్నారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా మూళి రాకేష్ (లాజర్), అధికార ప్రతినిధిగా ముచ్చర్ల యాదగిరి, ఉపాధ్యక్షులుగా గుండ్రపల్లి బుగ్గ రాములు, ముచ్చర్ల సంతోష్ ఇతర కార్యవర్గ సభ్యుల్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# హత్యకు గురైన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,

మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డిలి

బాధిత కుటుంబానికి రూ. 5లక్షల ఆర్థిక సహాయం అందజేసిన పట్నం అవినాష్ రెడ్డి



షాబాద్ జులై 12 (ప్రజాజ్యోతి) షాబాద్ మండల కేంద్రంలో శనివారం జరిగిన ఆరుగురి హత్యకు గురైన బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. ఆదివారం మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తో కలిసి బాధిత కుటుంబాన్ని సబితా రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ. 1 కోటి డిపాజిట్ చేయాలని, వికలాంగురాలు అయిన బాధిత బాలిక సోదరి మేఘనను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పోక్సో కేసులో నిర్లక్ష్యం వహించిన పోలీసులపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి బాధిత కుటుంబానికి తన వంతుగా రూ. 5లక్షలు ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజేందర్ గౌడ్, నరసింహారెడ్డి, వెంకట్ యాదవ్ తదితరులున్నారు.

# అరవింద్ నగర్‌లో "రుద్రా ఫుడ్ కోర్ట్

ప్రారంభించిన రామంతపూర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు





**ఉప్పల్, జూలై 12 (ప్రజాజ్యోతి):** రామంతపూర్ డివిజన్ పరిధిలోని అరవింద్ నగర్ లో రుద్రా ఫుడ్ కోర్ట్ ఘనంగా ప్రారంభ మైనది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మొహమ్మద్ రఫీక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిర్వాహకులకు రాదే సింగ్,సన్నీ సింగ్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారంలో నిరంతర అభివృద్ధి, విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ సంస్థ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో సన్నీ సింగ్,రాదే సింగ్, సునీల్ సింగ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగపుత్ర భాస్కర్, ఆదినారాయణ గౌడ్, ఎండీ నయీమ్, రవి, రాజ్ కుమార్,మారాజ్,తోట శంకర్ కేబుల్ అశోక్, సూరి, ముత్యాల ప్రశాంత్,రజిని, శ్రీకాంత్, ఎండీ జాంగిర్, చోటు బాయ్, ఎండీ మున్నా తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మిని శిల్పారామం లో సంస్కృతిక కార్యక్రమాలు




**ఉప్పల్,జూలై 12,(ప్రజాజ్యోతి)** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం కుమారి సౌందర్య శిష్య బృందం చే కథక్ నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. కృష్ణ జననం, యశోద కృష్ణ, వెన్న దొంగ , కలియ మర్దనం, రాధా కృష్ణ, కంస వధ, రుక్మిణి కళ్యాణం, గోవర్ధన లీల , కృష్ణ గోవిందా అంశాలను కృష్ణ చరితం గ కథక్ నృత్య ప్రదర్శనలో కళాకారులూ చైత్ర, అన్విక, విషిత, హర్షిత, అనన్య , తమోజ్ఞ, అధ్య, రమ్య, సరూపారాణి మొదలైన వారు నర్తించి మెప్పించారు.

# షాబాద్ ఆరు హత్యలపై బీఆర్ఎస్ ఆగ్రహం

- హోం మంత్రిగా రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి
- బిఆర్ఎస్ నాయకురాలు గడ్డం రాజ్యలక్ష్మి
- మహిళల భద్రతలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం
- పోలీసుల నిర్లక్ష్యమే రెండు కుటుంబాల ప్రాణాలు తీసింది
- బెయిల్‌పై వచ్చిన నిందితుడిపై ముందే చర్యలు తీసుకోవాల్సింది
- బాధిత వికలాంగురాలికి రూ.50 లక్షల ఆర్థిక భద్రత కల్పించాలి



**నందిగామ, జూలై 12(ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో జరిగిన ఆరు హత్యల ఘటనపై బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు గడ్డం రాజ్యలక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ హోం శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళల మానప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. పరిపాలనా వైఫల్యం కారణంగా పోలీసు వ్యవస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, అదే నిర్లక్ష్యం కారణంగా రాజ్‌కుమార్ వంటి వ్యక్తుల చేతుల్లో రెండు కుటుంబాలు బలయ్యాయని విమర్శించారు. ఫోక్సో కేసులో బెయిల్‌పై బయటకు వచ్చిన నిందితుడు బాధిత కుటుంబాన్ని బెదిరించినప్పుడే వారు పోలీసులను ఆశ్రయించి రక్షణ కోరినా స్పందించలేదని, ఆ నిర్లక్ష్యమే ఈ దారుణానికి కారణమైందని ఆమె పేర్కొన్నారు. పసిపిల్లలను సైతం వదలకుండా రెండు కుటుంబాలను హతమార్చిన నిందితుడిని వెంటనే పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే గతంలో దిశా ఘటనలో ప్రభుత్వం తీసుకున్న తరహా కఠిన చర్యలను ఈ కేసులోనూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో కుటుంబ సభ్యులను కోల్పోయి ఒంటరిగా మిగిలిన వికలాంగురాలిని కేవలం ప్రభుత్వ హాస్టల్‌లో ఉంచి చేతులు దులుపుకోవద్దని, ఆమె పేరుపై రూ.50 లక్షలు డిపాజిట్ చేసి శాశ్వత ఆర్థిక భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆమెను అనాథగా మార్చిన ప్రభుత్వమే ఆమె భవిష్యత్తుకు పూర్తి బాధ్యత వహించాలని గడ్డం రాజ్యలక్ష్మి డిమాండ్ చేశారు.

# నెరవేరుతున్న పేదల సొంతింటి కల..

ఎంసీ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్



**శామీర్ పేట్, జూలై 12,(ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదింటి సొంతింటి కల నెరవేరుతోందని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ అన్నారు. ఆదివారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కేశవాపూర్ లో ప్రభుత్వం ద్వారా మంజూరైన లబ్ధిదారులు గానుగు మల్లయ్య ఇంటి గృహప్రవేశాన్ని 10వ వార్డు కౌన్సిలర్ మెరుపాటి గోవర్ధన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 10 సంవత్సరాలుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామన్నారు. బీఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని పేదలను మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదవారి సొంతింటి కల నెరవేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగేష్, నాయకులు బొద్దుల వెంకటగిరి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

**అల్వాల్, జూలై 12 ప్రజా జ్యోతి** ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును మరింత సమర్థవంతంగా చేరవేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస నగర్, వసవి ఎన్‌క్లేవ్ పార్క్, ఓల్డ్ అల్వాల్ మరియు ఆనంద్‌రావు నగర్ ప్రాంతాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఆయన సందర్శించి, నిర్వహణ తీరును పరిశీలించారు. కార్యక్రమంలో పాల్గొంటున్న సిబ్బందితో మాట్లాడి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, రాజేందర్‌తో పాటు బీఎల్ఏలు పాల్గొని కార్యక్రమం విజయవంతంగా కొనసాగేందుకు సమన్వయంతో పనిచేశారు. ఈ సందర్భంగా శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రతి అర్హులకూ సకాలంలో చేరేలా అధికారులు, సిబ్బంది సమిష్టిగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమం సజావుగా కొనసాగుతున్న తీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.



# న్యూ లిటిల్ లిల్లీ పాఠశాలలో 8వ టైక్వాండో పోటీలు

**మేడ్చల్, జూలై 12 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ జిల్లా జీడిమెట్ల విలేజ్ న్యూ లిటిల్ లిల్లీ పాఠశాలలో తెలంగాణ టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో 8వ బెల్ట్ గ్రేడియేషన్ పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి బిజెపి మేడ్చల్ అర్బన్ సెక్రటరీ భరత సింహారెడ్డి హాజరై విద్యార్థులకు మెడల్స్ అందజేశారు ఆయన మాట్లాడుతూ.. క్రీడలు శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించి ఏకాగ్రతను పెంచుతాయని అన్నారు. టైక్వాండో కోచ్ సంజీవరెడ్డి ఇంత మంది విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దడం ఎంతో అభినందనీయమని తెలిపారు. టైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షులు, చీఫ్ ఎగ్జామినర్ ఏ.కిషోర్ కుమార్, న్యూ లిటిల్ హై స్కూల్ చైర్మన్ మంజుల ప్రకాష్ బర్మా , టైక్వాండో కోచ్ లు రవీంద్ర కుమార్, శివరాజ్, నవాజ్, సంతోష్, హాజరయ్యారు. చైర్మన్ మంజుల ప్రకాష్ బర్మా గారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా తమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించడమే కాకుండా విద్యార్థులను మానసిక ఉల్లాసం.శారీరక దృఢత్వం పెంపొందించే విధంగా అనేకమైన క్రీడలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు జాతీయస్థాయి.రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్నారని వారికి శుభాభినందనలు తెలియజేస్తూ తమ పాఠశాలలో నాణ్యమైన విద్య తో పాటు విశాలమైన ప్రాంగణంలో క్రీడలకు ప్రాధాన్యమిస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామని అన్నారు. ఈ యొక్క బెల్ట్ గ్రేడియేషన్ పోటీలలో సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు వారికి బెల్ట్ గ్రేడియేషన్ తో పాటు ట్రోఫీలను మంజుల ప్రకాష్ బర్మా, టైక్వాండో చీఫ్ ఎగ్జామినేర్ కిషోర్ కుమార్ అందజేశారు భవిష్యత్తులో మరింతగా జాతీయస్థాయిలో రాణించాలని అన్నారు.



# చేగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల స్నేహ సమ్మేళనం

- ఉపాధ్యాయులకు ఘన సన్మానం..
- పాఠశాల జ్ఞాపకాలతో ఒకే వేదికపై
- 2004--2005 బ్యాచ్ విద్యార్థులు



**నందిగామ, జూలై 12(ప్రజాజ్యోతి);**దనందిగామ మండలంలోని చేగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)లో 2004--2005 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థుల స్నేహ సమ్మేళనం నేడు ఘనంగా నిర్వహించనున్నారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఒకే వేదికపై కలుసుకోనున్న పూర్వ విద్యార్థులు తమ పాఠశాల మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందాన్ని పంచుకోనున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పి జీవితానికి బాటలు వేసిన ఉపాధ్యాయులు ఏవి దినేష్, చలపతిరావు, నర్సింలు, వెంకట్ శెట్టి, విష్ణువర్ధన్ రెడ్డి, పాండురంగ విట్టల్ రావు, వెంకటేష్ గౌడ, శ్రీశైలం, ఏ సత్యం, లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించనున్నారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయులు అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ వారికి కృతజ్ఞతలు తెలియజేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.అలాగే పూర్వ విద్యార్థుల మధ్య అనుబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, చేగూర్ జెడ్పీహెచ్ఎస్ అభివృద్ధికి భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా ఈ స్నేహ సమ్మేళనంలో చర్చించనున్నట్లు వెల్లడించారు.

2004--2005 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# యెన్కెపల్లిలో మత్స్యకారుల సంక్షేమ సంఘం బలోపేతానికి కృషి

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా తలారి బిక్షపతి ముదిరాజ్ సేవలు ప్రశంసనీయం

**మొయినాబాద్ : జూలై 12 (ప్రజా జ్యోతి )** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామ ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో మత్స్యకారుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సంఘం అధ్యక్షుడు తలారి బిక్షపతి ముదిరాజ్ నాయకత్వంలో మత్స్యకారుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల అమలు, సభ్యుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. సంఘం కార్యక్రమాల్లో అరుణ్, రమేష్, కుమార్, నవీన్, మహేందర్, యాదయ్య, సత్తి, లింగం, నరేష్, సురేష్, రాజు, సుభాష్, శ్రీశైలం, పాండు, గణేష్, నందు తదితర సభ్యులు చురుకుగా పాల్గొంటూ సంఘ బలోపేతానికి కృషి చేస్తున్నారు. మత్స్యకార కుటుంబాల అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు





# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత -- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్ జులై 12 ప్రజా జ్యోతి** పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మాట్లాడుతూ, వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు విస్తృతంగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి, దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. కాలనీవాసులు స్వచ్ఛందంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో పర్యావరణంపై అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, నిక్సన్ నథన్, పాపిరెడ్డి, దీప, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, తిరుపతిరావు, విజయ్ రెడ్డి, మల్లేష్ యాదవ్, హనుమాన్ చారి, సతీష్, స్థానిక కాలనీవాసులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు.



# కనాజిగూడ శివాలయ అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం కోరిన నూతన కమిటీ

**అల్వాల్, జూలై 12 (ప్రజా జ్యోతి)** కనాజిగూడలోని శివాలయం శ్రీదేవి నల్లపోచమ్మ--ఎల్లమ్మ దేవాలయం నూతనంగా ఏర్పాటైన కమిటీ సభ్యులు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడం, మౌలిక వసతుల అభివృద్ధి, ఆలయ ప్రాంగణాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ పరంగా సహకారం అందించాలని కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కోరారు. వారి విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ కిశోర్ గౌడ్, కమిటీ సభ్యులు రామకృష్ణ, సుహాస్, వివేకానంద, శ్రీకాంత్, ప్రసాద్, సందీప్, ఆదర్శ్, రాజేష్, శివచరణ్, రంజిత్ పాల్గొన్నారు. అలాగే నాయకులు విజయశేఖర్, ప్రకాశ్ గౌడ్, జనార్ధన్ తదితరులు హాజరయ్యారు.




# మృత్తుల కుటుంబాన్ని పరామర్శించిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శెంకర్

- నిందుతుడిని వెంటనే అరెస్ట్ చేయాలి
- తల్లిదంరులను కఠినంగా శిక్షించాలి
- పోలీసుల వైఖరిపై ప్రభుత్వం చర్య తీసుకోవాలి
- అసలు ఫోక్సో కేసుపై బీయిల్ ఎలా వచ్చింది
- నిందితుడిని ఎందుకు అరెస్ట్ చేయలేదు

**షాబాద్ జులై 12 (ప్రజాజ్యోతి )** షాబాద్ మండలంలోని నిన్న జరిగిన 6 హత్యల విషయంపై షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శెంకర్ మండిపడ్డారు.నిందితుడు ఈ కుటుంబ బలహీనతను గ్రహించి కుటుంబంలో చిచ్చు పెట్టాలనే ఆలోచనతోని మృతురాలు తండ్రిని తప్పుదోవ పట్టించి అతనిని మర్డర్ చేసి కూడా తప్పించుకున్నాడన్నారు .వాడు ఎటువంటి కార్యక్రమాలలో స్పెషలిస్టుగా తయారయ్యాడన్నారు.నేరస్తుడు క్రిమినల్గా మారడానికి పోలీసులెన్నని మండిపడ్డారు .ముక్యంగా పోలీసులు ఒక ఎస్సైని సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంటే సరిపోదన్నారు.బాధితులు సిఐ ఏసిపి లు కూడా భాద్యులు అన్నారు .కారాదు కట్టిన నేరస్తుని అదుపులోకి తీసుకోకుండా బాధితుని గాలికి ఒదిలేశారన్నారు .ఫోక్ సో కేసుపైన స్టేట్మెంట్ రికార్డు చేయలేరన్నారు .ఫోక్ సో కేసులో నిందితుడిని పెట్టుకోక పోవడం వల్లే ఈ ఆరు హత్యలు జరిగాయన్నారు .బీడితురాలు చెల్లి వికలాంగురాలు మేఘనను రీహాబిలిటిన్ సెంటర్ లో చేర్పిస్తామన్నారు ప్రభుత్వాలు ఇచ్చే ఐదు లక్షలు పది లక్షలు సహాయం తోని వారి ప్రాణాలు తిరిగి రావన్నారు. ప్రభుత్వం చేతులు దులుపుకొని మమ; అనడం సరికాదన్నారు .నేరస్తుడిని ప్రజలకు నాచేవిదంగా శిక్షించాలని చెప్పారు. నేరస్తుడుడి కుటుంబానిపై కేసులుపెట్టి కఠినంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు.



# పత్రికా ప్రకటన

## ఘనంగా ముగిసిన 21' విజయోత్సవ సభ

**హైదరాబాద్**: హైదరాబాద్ మరియు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల సంయుక్త ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఫ్యాకల్టీ క్లబ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన '+ూ.మీ. చీూ-21' విజయోత్సవ సభ ఆదివారం (12/07/2026) అత్యంత ఘనంగా ముగిసింది. ఉపాధ్యాయుల హక్కుల సాధన దిశగా సాధించిన విజయానికి గుర్తుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 11:00 గంటలకు ప్రారంభమైన ఈ మహాసభకు ు+జ+ూా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కదారు సురేందర్ రెడ్డి గారు, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీ. గోపి గారు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారికి సంఘ సభ్యులు టాప్ లెస్ వాహనంలో పుష్ప వర్షంతో ఘనంగా స్వాగతం పలికారు.కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన, ప్రార్థనా గీతం అనంతరం రాష్ట్ర కార్యవర్గానికి వేదపండితులద్వార వేద ఆశీర్వచనం అందించారు.వేదికపై ఉన్న అతిథులు మరియు సభ్యులు సంఘ బలోపేతం, హక్కుల రక్షణపై ప్రసంగించారు. మధ్యాహ్నం భోజన విరామం అనంతరం జరిగిన సమావేశంలో సభ్యుల సందేహాలు, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా ు+జ+ూా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కదారు సురేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ... "మన సంఘం - మన బలం" అనే నినాదంతో డిగ్రీ కళాశాలల అధ్యాపకుల హక్కుల కోసం ఎల్లప్పుడూ పోరాడతామని స్పష్టం చేశారు. ఈ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం ముగింపులో డాక్టర్ కదారు సురేందర్ రెడ్డి గారిని, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీ. గోపి గారిని మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులను సంఘం తరపున ఘనంగా సత్కరించారు. హైదరాబాద్ జిల్లా కార్యదర్శి డా. పి.సత్యనారాయణ రెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్.క్రొత్త విద్యాసాగర్, డాక్టర్. ఇటిక్యాల పావని, డాక్టర్ భాస్కర్ రెడ్డి వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ మహా సభ అనంతరం వందన సమర్పణతో సభ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో అధ్యాపకులు, వివిధ జిల్లాల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

మీడియా విభాగం
హైదరాబాద్ / ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలు

# మహనీయుల ఆశయాలేసమాజ అభ్యున్నతికిమార్గం

## 161వ జ్ఞానమాల కార్యక్రమంలో వక్తల పిలుపు



**అల్వాల్ జులై 12 ప్రజా జ్యోతి** గద్దర్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 161వ జ్ఞానమాల కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ, బీసీ సంఘం నాయకుడు అంజన్న గౌడ్, రిటైర్డ్ బీఎస్ఎన్ఎల్ నాయకుడు రామ్‌చందర్, సీనియర్ దళిత నాయకుడు అశోక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు ఫూలే, ప్రజాకవి గద్దర్ చిత్రపటాలకు జ్ఞానమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి సేవలు, ఆశయాలు నేటి సమాజానికి ఆదర్శమని వక్తలు పేర్కొన్నారు. బహుజన సమాజ సాధికారతకు మహనీయుల సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. అనంతరం నల్లా రాధాకృష్ణ అంబేద్కర్‌పై ప్రత్యేక గీతాలను ఆలపించి సభికులను ఆకట్టుకున్నారు. సి.ఎల్. యాదగిరి, మూర్తి, దప్పు ఆనంద్ తదితరులు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఎస్టీవో సి.ఎల్. యాదగిరి అధ్యక్షత వహించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జి. రాజయ్య, టి. యాదలయ్య, సాయి, రమేష్ ముదిరాజ్, టి.ఎం. కృష్ణ, నరసింహ, రవి, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ నాయకులు సిద్దయ్య, సి. మహేందర్, కే. శ్రీనివాస్, జంగం పార్వతాలు, టీజేఏసీ రాష్ట్ర నాయకులు సురేందర్ రెడ్డి, సుదీర్ తదితరులు పాల్గొన్నారు. --
సి.ఎల్. యాదగిరి, అధ్యక్షులు, గద్దర్ అభిమానుల సంఘం :::

# పరిగి మున్సిపాలిటీలో డబుల్ ఓట్లపై విచారణ జరపాలి: ముకుంద నాగేశ్వర్




**పరిగి, జూలై 12 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపాలిటీ పరిధిలో డబుల్ ఓట్ల అంశంపై సమగ్ర విచారణ చేపట్టి, చట్టవిరుద్ధంగా రెండు చోట్ల ఓటరుగా నమోదై ఓటు హక్కు వినియోగించిన వారిపై ఎన్నికల కమిషన్ కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకుడు ముకుంద నాగేశ్వర్ డిమాండ్ చేశారు.
ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రెండు చోట్ల ఓటు ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. పరిగి మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో ఓటరు జాబితాలో గణనీయ సంఖ్యలో డబుల్ ఓట్లు ఉన్నాయని, వీరిలో కొందరు రెండు చోట్ల ఓటు హక్కు వినియోగించి ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపినట్లు ఆరోపించారు. గ్రామపంచాయతీ, మున్సిపల్, శాసనసభ ఓటరు జాబితాలను పరస్పరం పోల్చి పరిశీలిస్తే డబుల్ ఓట్ల వివరాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. ఇంటింటి సర్వేలు, ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా కూడా వాస్తవ పరిస్థితులు బయటపడతాయని పేర్కొన్నారు.
డబుల్ ఓట్లు వేసిన వారిపై ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల్లో ఎన్నికల వ్యవస్థపై విశ్వాసం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. అవసరమైతే పరిగి మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణపై సమీక్ష జరిపి తగిన నిర్ణయాలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను కోరారు.
అదేవిధంగా, దేశవ్యాప్తంగా ఒక వ్యక్తికి ఒకే చోట ఓటు ఉండేలా నిబంధనలను మరింత కట్టుదిట్టం చేయాలని, ఓటరు నమోదులో పారదర్శకత పెంచే విధంగా సంస్కరణలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఉప సర్పంచుల సంఘం నియోజకవర్గం అధ్యక్షుడిగా కావలి బక్కప్ప

## ఉప సర్పంచుల సంఘం నియోజకవర్గం అధ్యక్షుడిగా కావలి బక్కప్ప

**తాండూరు జులై 12 ప్రజా జ్యోతి:-** తాండూర్ నియోజకవర్గ ఉప సర్పంచుల సంఘం నూతన అధ్యక్షుడిగా తాండూరు మండలం సంకిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ కావలి బక్కప్ప ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం రోజు తాండూరు పట్టణంలోని ఎంపీటీ ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఉప సర్పంచుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వికారాబాద్ జిల్లా ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్ హాజరయ్యారు. అనంతరం నియోజకవర్గం అధ్యక్షుడు కావలి బక్కప్పకు నియామక పత్రాన్ని అందజేశారు. ?ఈ సందర్భంగా జిల్లా ఉపసర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఉప సర్పంచులు అందరు కూడా సమన్వయంతో ముందుకు వెళు తూ అభివృద్ధికి సహకరిస్తూనే ఉపసర్పంచ్ల సమస్యల కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. అనంతరం నియోజకవర్గం ఉప సర్పంచ్ అధ్యక్షుడు బక్కప్ప మాట్లాడుతూ తన పైన నమ్మకంతో తాండూర్ నియోజకవర్గం అధ్యక్షుడిగా ఎన్నిక చేసిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తన పైన పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మీ అందరి సహాయ సహకారాలు తీసుకుని ముందుకు వెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల ఉపసర్పంచ్ సంఘం అధ్యక్షురాలు వై కవిత జగదీష్, విష్ణువర్ధన్ రెడ్డి, జర్నప్ప, బసంతు, ప్రవీణ్ కుమార్, పప్పీ, సువర్ణ, వివిధ గ్రామాలకు చెందిన ఉపసర్పంచులు ఉన్నారు.



# 16 రోజులుగా భూభారతి రిజిస్ట్రేషన్లు బంద్ -- రైతులు తీవ్ర ఇబ్బందుల్లో

### తక్షణమే సేవలు పునరుద్ధరించాలి.. లేకపోతే ఆందోళనలు తప్పవు: సిపిఎం



**పరిగి, జూలై 12 (ప్రజాజ్యోతి):**రాష్ట్రవ్యాప్తంగా గత 16 రోజులుగా భూభారతి భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిచిపోవడంతో రైతాంగం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం పరిగి పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భూముల క్రయవిక్రయాలు నిలిచిపోవడంతో రైతులు పెట్టుబడులు, వైద్య ఖర్చులు, కుటుంబ అవసరాలు, పెళ్లిళ్లు వంటి అత్యవసర అవసరాలకు నిధులు సమకూర్చుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పరిగి, దోమ, కులకచర్ల, పూడూర్ మండలాలతో పాటు జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి రిజిస్ట్రేషన్లు పూర్తిగా నిలిచిపోవడంతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు వెలవెలబోతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ జాప్యానికి కారణాలను వెల్లడించి, రిజిస్ట్రేషన్లను యుద్ధప్రాతిపదికన వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. (ఆషాఢ మాసం ముగిసి శ్రావణ మాసంలో జరగనున్న పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు అవసరమైన నిధులు అందక రైతు కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే బాధిత రైతులతో కలిసి నియోజకవర్గ, జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బుగ్గప్ప, నాయకులు ఎండీ హబీబ్, సత్యయ్య, లాలయ్య, చంద్రయ్య, మహబూబ్, చీమ్న తదితరులు పాల్గొన్నారు.

# బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో తాగునీటి సమస్యకు పరిష్కారం

### కొత్త బోరు మోటార్‌ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జులై 12(ప్రజా జ్యోతి )** బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోని 12వ బ్లాక్ నుండి 27వ బ్లాక్ వరకు ఉన్న ఎనిమిది బ్లాక్‌లలో తీవ్ర తాగునీటి సమస్య నెలకొనడంతో ఆయా బ్లాక్‌ల కాలనీవాసులు గత వారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కలిసి సమస్యను వివరించారు.వెంటనే స్పందించిన హన్మంత్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి కొత్త బోరు మోటార్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. అధికారుల సహకారంతో బోరు మోటార్ ఏర్పాటు పూర్తికాగా హన్మంత్ రెడ్డి స్వయంగా దానిని ప్రారంభించి కాలనీవాసులకు అంకితం చేశారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అరికెల విజయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వీర రెడ్డి, ఎస్సీ సెల్ కన్వీనర్ సాల్మన్ రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతగింది సురేష్, 20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మన్నె కుమార్, బాలరాజు, శ్రీను, హేమలత, రజియా, కమలమ్మ, డీసీసీ జనరల్ సెక్రటరీ రమ్య, సుధారాణి, సోమరాజు తదితరులు, అలాగే పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు తమ సమస్యను వెంటనే పరిష్కరించిన కొలన్ హన్మంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జూలై 12(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పేట బషీరాబాద్ (అంగడిపేట్) లో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకోవడం జరిగింది..అనంతరం వారు మాట్లాడుతూ బొడ్రాయి మరియు ఆ అమ్మ వారి ఆశీస్సుల తో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు అనంతరం కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ నరసింహ గౌడ్, ఆర్ మల్లేష్ గౌడ్, సంతోష్ గౌడ్, శ్రీధర్ గౌడ్, బాలప్ప,పులి సందీప్ గౌడ్, సురేష్, ఎం సందీప్ మరియు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు..

# ఓటర్లకు అందుబాటులో ఉంటూ బిఎల్ఏలు, బిఎల్ఓలు సమన్వయంతో పని చేస్తూ (ఎస్ ఐ ఆర్ ) ఎస్.ఐ.ఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ జూలై 12(ప్రజా జ్యోతి )** 125 - గాజులరామారంలోని సుభాష్ చంద్రబోస్ నగర్, చంద్రగిరి నగర్ లలో ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్.ఐ.ఆర్ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఎస్ఐఆర్ కార్యక్రమ నిర్వాహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండడంలో బిఎల్ఏలు, బి.ఎల్.ఏలు సమన్వయంగా పనిచేస్తూ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ లు, బిఎల్ఏలు, స్థానిక సంక్షేమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోమిన్‌పేటలో విషాదం.. ప్రహరీ గోడ కూలి 7 ఏళ్ల బాలుడు మృతి

ఇసుక డంపింగ్ వల్లే గోడ కూలిందని తల్లి ఆరోపణ.. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

ప్రజా వాయిస్ / మోమిన్‌పేట్

వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల కేంద్రంలో ఆదివారం హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది.



**మోమిన్పేట్ జూలై 12( ప్రజా జ్యోతి)** మోమిన్‌పేట్కు చెందిన నాగేష్--భాగ్యమ్మ దంపతుల కుమారుడు, మూడో తరగతి విద్యార్థి అరిగే దుర్గాప్రసాద్ (7) గిరిధర్ వెంచర్‌లో తన స్నేహితులతో కలిసి ఆడుకుంటుండగా అక్కడి ప్రహరీ గోడ ఒక్కసారిగా కూలిపడి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే బాలుడిని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనతో బాలుడి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. తన కుమారుడి మృతికి అప్నాబజార్ యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని బాలుడి తల్లి భాగ్యమ్మ ఆరోపించారు. వెంచర్ ప్రహరీ గోడకు ఆనుకుని ఇసుకను భారీగా డంపింగ్ చేయడం వల్ల ఒత్తిడి పెరిగి గోడ కూలిందని ఆమె మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.
సమాచారం అందుకున్న వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, సీఐ వెంకట్, ఎస్సై భరత్ భూషణ్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బాలుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. గోడ కూలడానికి గల అసలు కారణాలపై విచారణ కొనసాగుతోందని వెల్లడించారు. ఈ విషాద ఘటన మోమిన్‌పేట్ ప్రాంతంలో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఇరాన్ సీక్రెట్ మిషన్ లీక్? ప్రపంచానికి డేంజర్ బెల్

మధ్యప్రాచ్యంలో గత కొంతకాలంగా కొనసాగుతున్న ఉద్రిక్తతలు ఇప్పుడు మరో కొత్త మలుపు తిరిగాయి. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడుల తర్వాత ఇరాన్ కాస్త వెనక్కి తగ్గినట్లు కనిపించినా.. తెరవెనుక మాత్రం సంచలన వ్యూహాలకు తెరలేపినట్లు తెలుస్తోంది. ఇరాన్ నిశ్శబ్దంగా తన సైనిక, అణు సంబంధిత మౌలిక సదుపాయాల పునరుద్ధరణ పనులను ప్రారంభించిందా? అనే ప్రశ్న ఇప్పుడు అంతర్జాతీయ సమాజంలో తీవ్ర చర్చకు దారితీస్తోంది. తాజాగా వెలుగులోకి వచ్చిన ఉపగ్రహ చిత్రాలు ఇరాన్‌లోని కొన్ని అత్యంత రహస్య ప్రాంతాల్లో భారీగా పెరిగిన అనుమానాస్పద కదలికలను బట్టబయలు చేశాయి.

**పార్చిన్ మిలిటరీ కాంప్లెక్స్‌లో ఏం జరుగుతోంది?**

ఈ తాజా వివాదంలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న ప్రధాన ప్రాంతం పార్చిన్ మిలిటరీ కాంప్లెక్స్. గతంలో పశ్చిమ దేశాల నిఘా సంస్థలు ఈ ప్రాంతాన్ని ఇరాన్ అణ్వాయుధ పరిశోధనలకు కేంద్రంగా గుర్తించాయి. ఇటీవల జరిగిన దాడుల్లో ఇక్కడి కొన్ని విభాగాలు దెబ్బతిన్నాయి. అయితే తాజా శాటిలైట్ చిత్రాల ప్రకారం దెబ్బతిన్న సైనిక నిర్మాణాలను వేగంగా నిర్మాణం చేస్తున్నారు. భారీ యంత్రాలతో నేలను సమతలీకరిస్తూ కొత్త నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. మిలిటరీ కాంప్లెక్స్ పరిసరాల్లో రాత్రింబవళ్లు వాహనాల రాకపోకలు విపరీతంగా పెరిగాయి. ఈ పరిణామాలు చూస్తుంటే ఇరాన్ తన వ్యూహాత్మక సైనిక సదుపాయాలను తిరిగి పూర్వ స్థితికి తెచ్చేందుకు అత్యంత రహస్యంగా మిషన్ మోడ్‌లో పనిచేస్తోందనే అనుమానాలు బలపడుతున్నాయి.

**క్షిపణి స్థావరాలపై నిఘా వర్గాల కన్ను**

కేవలం పార్చిన్ మాత్రమే కాకుండా, తబ్రీజ్, కెర్మాన్‌షా సమీపంలోని కీలక క్షిపణి, వైమానిక స్థావరాల్లో కూడా పునరుద్ధరణ పనులు ముమ్మరంగా సాగుతున్నట్లు అంతర్జాతీయ నిఘా వర్గాలు గుర్తించాయి. ముఖ్యంగా భూగర్భ సైనిక స్థావరాల వద్ద భారీ కార్గో వాహనాల కదలికలు భద్రతా నిపుణులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇరాన్‌లోని ప్రధాన అణు కేంద్రాలైన నతాంజ్, ఫోర్డో, ఇస్ఫహాన్ ప్రాంతాల్లో ప్రస్తుతానికి పెద్దఎత్తున పునర్నిర్మాణ పనులు జరుగుతున్నట్లు ఎలాంటి స్పష్టమైన ఆధారాలు లభించలేదు. అయినప్పటికీ సైనిక స్థావరాల పునరుద్ధరణ వేగం పశ్చిమ దేశాల్లో కలవరం రేపుతోంది.

**అంతర్జాతీయ ఒప్పందాలకు తూట్లు?**

ఈ రహస్య కార్యకలాపాలు గతంలో అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన అణు అవగాహన ఒప్పంద నిబంధనలపై పెద్ద ప్రశ్న మార్క్‌ను ఉంచుతున్నాయి. ఇరాన్ తన అణు కార్యక్రమాలను కేవలం శాంతియుత అవసరాలకే పరిమితం చేయాలని, అణ్వాయుధాల తయారీ జోలికి వెళ్లకూడదనేది అంతర్జాతీయ నిబంధన. ఒకవేళ ఇరాన్ ఇప్పుడు గీత దాటి సైనిక బలాన్ని పెంచుకుంటే, అది ఒప్పంద ఉల్లంఘనే అవుతుందని పశ్చిమ దేశాలు గట్టిగా వాదిస్తున్నాయి.

# ఫిన్‌లాండ్‌లో హైదరాబాద్ విద్యార్థి మిస్సింగ్ కేసులో బిగ్ ట్విస్ట్..

ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లిన హైదరాబాద్ విద్యార్థి అదృశ్యం కేసు ఇప్పుడు సరికొత్త మలుపు తిరిగింది. ఫిన్‌లాండ్‌లో అనుమానాస్పద స్థితిలో కనిపించకుండా పోయిన వనస్థలిపురానికి చెందిన మణిదీప్‌రెడ్డి కేసులో అక్కడి పోలీసులు కీలక ప్రకటన చేశారు. అయితే పోలీసుల వాదనను మణిదీప్ కుటుంబ సభ్యులు పూర్తిగా తోసిపుచ్చుతున్నారు. తమ కుమారుడి అదృశ్యం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందంటూ వారు సంచలన ఆరోపణలు చేస్తున్నారు.

**అసలేం జరిగింది?**

హైదరాబాద్‌లోని వనస్థలిపురానికి చెందిన మణిదీప్‌రెడ్డి ఇంజినీరింగ్ ఉన్నత విద్యాభ్యాసం కోసం ఫిన్‌లాండ్ వెళ్లారు. అయితే ఈ ఏడాది మే 5న ఆయన అనుమానాస్పద పరిస్థితుల్లో అదృశ్యమయ్యారు. ఆ రోజు నుంచి మణిదీప్ ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు, స్నేహితులు ఎంతగానో ప్రయత్నించినప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. ఈ క్రమంలో తాజాగా ఫిన్‌లాండ్ పోలీసుల నుండి మణిదీప్ తల్లిదండ్రులకు ఒక ఈమెయిల్ వచ్చింది. సముద్రతీరంలో ఒక మృతదేహం లభ్యమైందని, బయోమెట్రిక్ పరీక్షల ఆధారంగా అది మణిదీప్‌రెడ్డిదేనని పోలీసులు ఆ ఈమెయిల్‌లో పేర్కొన్నారు. ఆధారాలుగా మృతదేహం వద్ద దొరికిన కొన్ని వ్యక్తిగత

# పరిగి నియోజకవర్గంలో ఈఎఫ్‌ల డిజిటలైజేషన్ పురోగతి

మున్సిపాలిటీ, సోందేపూర్, చిట్యాల్ కేంద్రాల తనిఖీలో ఈఆర్ఓ వాసుచంద్ర ఆదేశాలు -- పరిగి నియోజకవర్గంలో 37.50 శాతం గణన పత్రాల డిజిటలైజేషన్ పూర్తి



**పరిగి, జూలై 12 (ప్రజాజ్యోతి):** 54-పరిగి అసెంబ్లీ నియోజకవర్గంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2026 కార్యక్రమంలో భాగంగా గణన పత్రాల (ఈఎఫ్) డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఈఆర్ఓ, ఆర్డీఓ వాసుచంద్ర బీఎల్ఓ సూపర్‌వైజర్లు, బీఎల్ఓలను ఆదేశించారు. ఆదివారం పరిగి మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలు 222, 212తో పాటు పరిగి రూరల్ సోందేపూర్, చిట్యాల్ గ్రామంలోని పోలింగ్ కేంద్రం 246ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిజిటలైజేషన్ పురోగతిని సమీక్షించిన ఆయన, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఓటర్ల నుంచి స్వీకరించిన గణన పత్రాలను వేగంగా డిజిటలైజ్ చేసి, ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. జూలై 12 సాయంత్రం 6 గంటల నాటికి 54- పరిగి అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 2,76,260 మంది ఓటర్లకు సంబంధించి 2,76,095 గణన పత్రాలు పంపిణీ చేయగా, ఇది 99.94 శాతంగా నమోదైంది. ఇప్పటివరకు 1,03,610 గణన పత్రాలు డిజిటలైజ్ చేయబడగా, డిజిటలైజేషన్ శాతం 37.50కు చేరింది. మండలాల వారీగా పరిశీలిస్తే పూడూర్ మండలం 43.35 శాతం డిజిటలైజేషన్‌తో ముందంజలో ఉండగా, చౌడాపూర్ 40.21 శాతం, పరిగి 38.89 శాతం, దోమ 36.50 శాతం, కుల్కచెర్ల 35.80 శాతం, గండీడ్ 34.31 శాతం, మహమ్మదాబాద్ 31.41 శాతంతో కొనసాగుతున్నాయి.నియోజకవర్గ వ్యాప్తంగా 305 మంది బీఎల్ఓలు విధులు నిర్వహిస్తుండగా, ఓటర్ల నుంచి స్వీకరించిన ఫారాల పరిశీలన, ధృవీకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఈఆర్ఓ వాసుచంద్ర ఆదేశించారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



యాలాల్ జూలై 12 ప్రజా జ్యోతి లి యలల.. యాలాల మండల పరిధిలోని రాసనం గ్రామానికి చెందిన కుమ్మరిపల్లి లాలయ్య కూతురు పూజ (13) గత నెల 27 తారీఖున గుండెపోటుతో మృతి చెందింది. దీంతో ఈరోజు ఆదివారం లాలయ్య క్లాస్ మెంట్స్ రాస్నం గ్రామానికి వచ్చి వారి కుటుంబాన్ని పరామర్శించారు. లాలయ్య కుటుంబానికి 31 వేల ఒక వంద రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్షులుగా ఉప్పరి వెంకటయ్య





**యాలాల్ జూలై 12 ప్రజా జ్యోతి** యాలాల మండల ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్షులుగా ఉప్పరి వెంకటయ్య ఆదివారం ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. అగ్గనూరు ఉప సర్పంచ్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఉప్పరి వెంకటయ్య సేవానిరతిని, కష్టపడి పనిచేసే మనస్తత్వాన్ని గుర్తించి బాధ్యతలు ఇవ్వడం జరిగిందని ఉప సర్పంచులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం బాధ్యతల స్వీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు ఉప్పరి వెంకటయ్య మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు ఉపసర్పంచ్ లందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. తనకు అందించిన బాధ్యతలను మనసా వాచా కర్మణా త్రికరణ శుద్ధిగా నిర్వర్తించి ఉపసర్పంచ్ ల నమ్మకాన్ని నిలుపుకుంటానన్నారు. భవిష్యత్తులో ఎవరికి ఏ ఆపద సంభవించిన తాను ముందుంది వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని భరోసానందించారు. తనకు అధ్యక్ష పదవి అందించడంలో కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

# దుందిగల్ 2బీఎఖ సముదాయంలో బీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం



**కుత్బుల్లాపూర్ జులై 12(ప్రజా జ్యోతి )**దుందిగల్ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ సముదాయం (2బీఎఖ)లో బీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ ) ప్రోటోకాల్ ఊ కోఆర్డినేషన్ కమిటీ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి , దుందిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ హాజరై వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ వాటర్ ప్లాంట్ స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. అలాగే ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఇటువంటి సౌకర్యాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ , దొంతి మహేష్ ముదిరాజ్ , శ్రీధర్ రెడ్డి , స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉప సర్పంచ్ల సంఘం తాండూరు మండల అధ్యక్షురాలుగా యేన్నెం కవిత



**తాండూరు జులై 12 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండల ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షురాలుగా వీరారెడ్డిపల్లి గ్రామ ఉపసర్పంచ్ యెన్నం కవిత జగదీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా ఓగిపూర్ ఉప సర్పంచ్ కే విష్ణు వర్ధన్ రెడ్డి,గౌతాపూర్ ఉపసర్పంచ్ ఇంద్రజ, మండల ఉపాధ్యక్షులు గా బెల్కటూరు ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్,మిట్టబాస్పల్లి ఉప సర్పంచ్ బసంత్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా లంబాడీ రమేష్, రాజు,ప్రధాన కార్యదర్శకులు గుంతబాష్పల్లి ఉప సర్పంచ్ సజ్జాత్ పటేల్, సిరిగిరిపేట ఉప సర్పంచ్ టీ పప్పి, కార్యద ర్శులు బాల రాజు, శ్రీనివాస్,సలహా ధారులుగా వీరిశెట్టిపల్లి ఉపస ర్పంచ్ సువర్ణ,హేమలతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల ఉపసర్పశుల సంఘం అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఉపసర్పంచ్లుల సంగం మండల అధ్యక్షుడుగా ఎన్నుకు న్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అంటూ తెలిపారు.అదేవిధంగా ఉప సర్పంచ్ల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన ఉపసర్పంచులు తదితరు లు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ సతీష్ డాంకీలు ఇవ్వకు

కాంగ్రెస్ పార్టీ సతీష్ పై చర్యలు తీసుకోవాలి

తీర్మానాలు లేకుండా పనులు ఎలా చేస్తావు

ఉప సర్పంచ్ సతీష్ పై బంజర నాయకులు ఆరోపణ



**బషీరాబాద్ జులై 12 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం జలాల్ పూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో గ్రామ ఉపసర్పంచ్ సతీష్ వ్యవహారి శైలిపై బంజారా నాయకులు తీవ్ర విమర్శలు చేశారు. ఉప సర్పంచ్ తన అధికార పరిధిలో మాత్రమే ఉండాలని గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా ఎలాంటి అభివృద్ధి చేయరాదు. ఈ సందర్భంలో ఏఎంసి వైస్ చైర్మన్ చందర్ నాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ రాము నాయక్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉప సర్పంచ్ సతీష్ సర్పంచ్ జై వీర్లాల్ పై డాంకీలు బెదిరింపులు ఇవ్వడం మానుకోవాలని ప్రజా ప్రతినిధులు వుందాగా వ్యవహరించాలని సూచించారు. గ్రామపంచాయతీ చట్టాలను పాటించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తే గ్రామ ప్రజలు సహించబోరని హెచ్చరించారు. ఒకే పార్టీకి సంబంధించిన వ్యక్తులు కాబట్టి ఇద్దరు కలిసి అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. సతీష్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధి కావడంతో ఆయనపై వస్తున్న ఆరోపణలు పార్టీ నాయకత్వం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని బంజారా నాయకులు డిమాండ్ చేశారు. వ్యక్తిగత నిర్ణయాలతో వ్యవహరించడం మంచిది కాదని అన్నారు. మండలంలో బంజారా సర్పంచులు 13 మంది ఉన్నారు ఎక్కడ ఇటువంటి సమస్యలు జరగలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నరేష్ చౌవాన్, వివిధ గ్రామ సర్పంచులు, బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com